వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 226 | మంగళవారం | 12 మార్చి 2024 | పేజీలు : 08 | వెల రూ. 5



## ప్రవాహానికి ఎదురీదిన ధీర వనిత సీతక్క

ప్రశంసించిన సీఎం రేవంత్ రెడ్డి

8లో..





# వద్దు.. టికెట్ వద్దు..

- బీఆర్ఎస్ నేతల్లో ఓటమి గుబులు
- ఎంపీ పోటీకి వెనుకడుగు వేస్తున్న నేతలు
- రాష్ట్రంలో మారుతున్న సమీకరణాలు
- ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్న వైనం
- ప్రత్యామ్నాయానికి సిద్ధపడిన అధిష్ఠానం



వివరాలు 2లో..

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి ప్రభావం బీఆర్ఎస్‌పై కొనసాగుతూనే ఉంది. ప్రతికూల పరిస్థితుల్లో లోక్‌సభ ఎన్నికలకు పార్టీ సిద్ధమవుతున్న తరుణంలో ఒకరి తర్వాత ఒకరు పార్టీ నేతలు షాక్ ఇస్తున్నారు. బీఆర్ఎస్‌లో ఓవైపు వలసలు కొనసాగుతుంటే, మరికొందరు నేతలు లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి వెనకంజ వేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లోక్‌సభ నియోజకవర్గాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించిన సమయంలో పోటీకి సుముఖత వ్యక్తం చేసిన నేతలు, ఆ తర్వాత బరిలో నుంచి తప్పుకుంటున్నారు. ఈ విముఖత చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డితో ప్రారంభమైంది. ఒకటి కాదు..రెండు కాదు అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఇదే పరిస్థితి నెలకొన్నట్లు ప్రచారం సాగుతోంది. ఇంతకాలం పార్టీ టికెట్ కోసం క్యూ కట్టిన నేతలు నేడు పోటీకి వెనకంజ వేయడంపై బీఆర్ఎస్ అధిష్ఠానం దృష్టి సారించింది. తదుపరి కార్యాచరణ చేపట్టింది. నేతలకు నచ్చజెప్పే ప్రయత్నం చేస్తూనే ప్రత్యామ్నాయ అభ్యర్థుల కోసం ప్రయత్నిస్తోంది.

- వరంగల్ వాయిస్, వరంగల్



8లో

## తెలంగాణ ఔన్నత్యాన్ని చాటుదాం..

- దేవాలయాల అభివృద్ధికి కృషి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- వరంగల్ అభివృద్ధిపై సచివాలయంలో సమీక్ష




8లో

## ఎన్నికల సిబ్బంది వివరాలివ్వండి

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్



2లో

## కూలీకి వెళ్లే వారిని.. ఎంపీపీ చేశా..

- ఎంతో మంది ప్రజాప్రతినిధులను తయారు చేశా
- కష్టకాలంలో పార్టీని వదిలే వారికి ప్రజలే బుద్ది చెబుతారు
- మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్

# వద్దు.. టికెట్ వద్దు..



**బీఆర్‌ఎస్ నేతల్లో ఓటమి గుబులు**
**ఎంపీ పోటీకి వెనుకడుగు వేస్తున్న నేతలు**
**రాష్ట్రంలో మారుతున్న సమీకరణాలు**
**ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్న వైనం**
**ప్రత్యామ్నాయానికి సిద్ధపడిన అధిష్ఠానం**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీలో భారీ వలసలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే పలువురు నేతలు కారు దిగి ఇతర పార్టీల్లో చేరిపోగా మరికొందరు సమయం కోసం ఎదురు చూస్తున్నారు. సిట్టింగ్ ఎంపీలతోపాటు మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నేతలు కాంగ్రెస్, బీజేపీ గూటికి చేరుతున్నారు. ఆయా పార్టీల నుంచి వారికి లోక్‌సభ అభ్యర్థిత్వాలు ఖరారవుతున్నాయి. దీంతో గతంలో బీఆర్ ఎస్ అభ్యర్థిగా పార్లమెంటుకు పోటీ చేస్తామని ప్రకటించిన వారికి ఓటమి భయం పట్టుకుంది. దీంతో వద్దు..వద్దు..టికెట్ వద్దు అంటూ ముఖం చాటేస్తున్నారు. ముందు సిద్ధమై ఆ తర్వాత నేతలు పోటీకి వెనకంజ వేయడంతో, తదుపరి కార్యాచరణపై బీఆర్ఎస్ అధిష్ఠానం దృష్టి సారించింది. నేతలకు నచ్చజెప్పే ప్రయత్నం చేస్తూనే, ప్రత్యామ్నాయ అభ్యర్థుల కోసం ప్రయత్నిస్తోంది.

### ముందు తీర్మానం..

చేవెళ్ల బీఆర్ ఎస్ పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ సన్నాహక సమావేశం సందర్భంగా రంజిత్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకుంటామని నియోజకవర్గపరిధిలోని నేతలంతా ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఆ తర్వాత మారిన పరిస్థితుల్లో ఆయన పోటీకి వెనకంజ వేశారు. మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి సతీమణితోపాటు, పలువురు నేతలు ఇటీవల బీఆర్‌ఎస్‌ను వీడి హస్తం పార్టీలో చేరారు. దీంతో స్థానికంగా సమీకరణాలు తారుమారు అయ్యాయి. ఈ పరిణామాల నేపథ్యంతో ఎంపీగా పోటీ చేసేందుకు రంజిత్‌రెడ్డి విముఖత చూపారు. ఈ మేరకు అధిష్ఠానానికి తన అభిప్రాయం తెలిపారు. పార్టీ ముఖ్యనేతలు బుజ్జగించే ప్రయత్నాలు చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కుమారుడు అమిత్‌రెడ్డి లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి తొలుత ఆసక్తి చూపారు. నల్గొండ లేదా భువనగిరి నుంచి పోటీకి సిద్ధమయ్యారు. ఐతే జిల్లాలో పార్టీకి చెందిన కొందరు సీనియర్ నేతలు అమిత్ అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్నట్లు ప్రచారం సాగింది. మారిన పరిస్థితుల్లో లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయబోనని అధిష్ఠానానికి గుత్తా అమిత్‌రెడ్డి సమాచారమిచ్చినట్లు తెలిసింది. సీనియర్ నేతలు ఇంకా అమిత్‌తో మాట్లాడుతున్నట్లు చెపుతున్నారు.

### మల్కాజిగిరిలోనూ..

మల్కాజిగిరి లోక్‌సభ పరిధిలోనూ ఇదే సీన్ పునరావృతమైంది. మాజీమంత్రి మల్లారెడ్డి తనయుడు భద్రారెడ్డి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయాలని తొలుత భావించారు. నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించడం సహా లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలు, నేతలను కలిసి వారితో చర్చించి అధిష్ఠానం వద్ద సుముఖత తెలిపారు. తన కుమారుడికి అవకాశమిస్తే పోటీ చేసి గెలుస్తామని పలుమార్లు మల్లారెడ్డి బహిరంగంగానే వ్యాఖ్యానించారు. ఐతే ఇటీవల కేటీఆర్‌ను కలిసిన మల్లారెడ్డి పార్లమెంట్ ఎన్నికల్లో భద్రారెడ్డి పోటీ చేయబోమంటూ షాకిచ్చారు. ముందు సిద్ధమై ఆ తర్వాత నేతలు పోటీకి వెనకంజ వేయడంపై అధిష్ఠానం సైతం గుర్రుగా ఉన్నట్లు సమాచారం.

### వేం ఇంటిలో అమిత్..

మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కుమారుడు గుత్తా అమిత్‌రెడ్డి మంగళవారం ఉదయం ప్రభుత్వ సలహాదారు, సీఎం రేవంత్ రెడ్డి సన్నిహితుడు వేం నరేందర్ రెడ్డి ఇంట్లో ప్రత్యక్షం కావడం చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ టికెట్ కోసమే అమిత్ రెడ్డి భేటీ అయ్యారనే చర్చ మొదలైంది. నల్లగొండ టికెట్ ను ఇప్పటికే కాంగ్రెస్ అధినాయకత్వం జానారెడ్డి కుమారుడు కుందూరు రఘువీర్ రెడ్డికి ప్రకటించింది. అమిత్ రెడ్డి కోసమే భువనగిరి స్థానాన్ని పెండింగ్ లో పెట్టినట్లు ప్రచారం సాగుతోంది. ఇందులో భాగంగానే వేం నరేందర్ రెడ్డితో మీటైనట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే నియోజకవర్గంనుంచి అమిత్ రెడ్డికి టిక్కెట్ ఇచ్చేందుకు బీఆర్ఎస్ సిద్ధమైనా ఆయన వెనుకడుగు వేసినట్లు తెలుస్తోంది. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డితో గుత్తా వర్గయులకు సరిపడటం లేదు. టిక్కెట్ ఇచ్చినా జగదీష్ రెడ్డి వర్గం సహకరించదన్న కారణంగానే వారు బయటకు రావాలని అనుకుంటున్నట్లు తెలుస్తోంది.

### ఓటమి భయం..

రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ ఎస్ ప్రజా ప్రతినిధులు, మాజీలు, పార్టీ సీనియర్ నేతలు, నాయకులు ఒక్కరొక్కరు పార్టీ వీడడం చర్చనీయాంశంగా మారింది. పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలంటూ ఒక వైపు మాజీ ముఖ్యమంత్రి, పార్టీ చీఫ్ కేసీఆర్, యువనేత కేటీఆర్ పిలుసునిస్తుంటే ఇవేమీ పట్టించుకోని బీఆర్ ఎస్ పార్టీ నేతలు కారు దిగేందుకే సిద్ధపడుతున్నారు. ఈ పరిస్థితిలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ ఎస్ కు గడ్డు పరిస్థితులు ఎదురుకాక తప్పవన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. సీనియర్ నేతలు పార్టీకి గుడ్ బై చెప్పడంతో లోక్ సభ ఎన్నికల్లో గెలువలేమన్న అభిప్రాయంతోనే పోటీకి వెనుకడుగు వేస్తున్నట్లు సమాచారం.



# కూలీకి వెళ్లే వారిని.. ఎంపీపీ చేశా..

**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** నా రాజకీయ జీవితంలో దాదాపు 1000 మంది సాధారణ వ్యక్తులను సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీ, సోసైటీ డైరెక్టర్లు, ఎంపీలుగా గెలిపించి ప్రజాప్రతినిధులుగా తయారు చేశానని మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ ప్రకటించారు. పోలీస్ స్టేషన్ పైరవీలు, డబ్బులు దొరక్క పార్టీలు మారేవారిని బ్రతిమిలాడే ప్రసక్తే లేదన్నారు. వారికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. మీ లాంటి అభిమానులు, కార్యకర్తలు నా వెంట ఉంటే అలాంటి వారు నన్ను వదిలిపోయినా బాధపడనన్నారు. నన్ను నమ్మండి..మిమ్మల్ని కూడ ప్రజాప్రతినిధుల్ని చేస్తా.. అంటూ మాజీ ఎమ్మెల్యే రెడ్యనాయక్ కార్యకర్తలకు హామీ ఇచ్చారు. డోర్నకల్ మండల కేంద్రంలో మంగళవారం ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్యానాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన హామీలకు ఆకర్షితులైన ప్రజలు మార్పు కోరి ఆ పార్టీకి అవకాశం ఇచ్చారని, కానీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల్లో తెలియని బాధ కనిపిస్తోందన్నారు. చిన్నపాటి లోటుపాట్లు, పొరపాట్లతోనే బీఆర్ఎస్‌కు నష్టం వాటిల్లిందన్నారు. గెలుపోటములు శాశ్వతం కానప్పటికీ బాధ నుంచి బయటికి వచ్చి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం గులాబీ సైనికులంతా కదం తొక్కాలని పిలుపునిచ్చారు. కరెంట్ కటకట, ఎండుతున్న పొలాలతో రైతులు గోస పడుతున్నారన్నారు. రైతుబంధు రాక, పొలాల ఎండుతుండటంలో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందన్నారు. రోజుకు రెండు టీఎంసీలు నీళ్లు కాళేశ్వరం, మేడిగడ్డ వద్ద ఎత్తిపోసే వీలున్నప్పటికీ ప్రభుత్వం చేయట్లేదన్నారు. మేడిగడ్డలో 88 పిల్లర్లలో మూడు పిల్లర్లు సమస్య వస్తే మూడు నెలలుగా మూడు పిల్లర్లు బాగు చేయటంలేదన్నారు. 119లో ప్రజలు 39 సీట్లు ఇచ్చారని ఇవి తక్కువ సీట్లు కావన్నారు. రైతులంతా లోన్లు తెచ్చుకోవాలని రెచ్చగొట్టిండని, డిసెంబర్ 9న రద్దు చేస్తానని తేదీలు చెప్పి ఇప్పుడు మూడు నెలలైనా రుణమాఫీ చేయకుండా రేవంత్ రెడ్డి తప్పించుకొని తిరుగుతున్నాడని ఆరోపించారు. కాంగ్రెస్ హామీలను తప్పక యాది జేస్తాం...ఇచ్చిన మాటలు నిలబెట్టుకోలేక పోతే భరతం పడతాం అంటూ హెచ్చరించారు. ఆడబిడ్డల పెండ్లికి రూ.లక్షతోపాటు తులం బంగారం ఇస్తామని చెప్పి ఇవ్వడం లేదని విమర్శించారు. వంద రోజులు నిండినంకా కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టేది ఆడబిడ్డలేనని జోస్యం చెప్పారు. మార్చి 15కు కాంగ్రెస్ ప్రభుత్వ వంద రోజుల సినిమా పూర్తవుతుందని, శిశుపాలుడు వంద తప్పులు చేసేదాకా ఆగినట్లు కాంగ్రెస్ వంద రోజుల పాలన వరకు ఆగుదామన్నారు. ఆ తర్వాత విడిచి పెట్టేది ఉండదని హెచ్చరించారు. కాంగ్రెస్, బీజేపీ తప్పుడు ప్రచారాలు, తప్పుడు వాగ్దానాలతో ప్రజలను మోసం చేసి ఫలితాలను తారుమారు చేశాయని విమర్శించారు. మూడు నెలల నుంచి ప్రజలకు చేసిందేమీ లేదని అన్నారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని, లేకపోతే గ్రామగ్రామాన నిలదీస్తామన్నారు. గులాబీ శ్రేణులెవ్వరూ నిరాశ పడాల్సిందేమీ లేదని, వచ్చే పార్లమెంట్ ఎన్నికలను చాలెంజ్‌గా తీసుకొని ముందుకు వెళ్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షులు నున్న రమణ, ఎంపీపీ బాలు నాయక్, బోసు వెంకన్న, పాండు నాయక్, పడాల అంజయ్య, బిక్షం రెడ్డి, సీతరాం రెడ్డి, కౌన్సలర్లు సంధ్య రమేష్, అంకేపాక అరుణ, శరత్, రాధిక, మౌనిక, లాల్ మియా, రాంభద్రం తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్వాడ గోడ పత్రిక ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఆరవ రాష్ట్రీయ పోషణ పక్షం -2024 కార్యక్రమాన్ని ఈ నెల 9 నుంచి 23 వరకు దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న క్రమంలో భాగంగా మంగళవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సముదాయంలో పోషణ పక్వాడ గోడ పత్రికను అదనపు కలెక్టర్ రాధికా గుప్తా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి విద్య యొక్క ప్రాముఖ్యత, పోషకాహార ఆవశ్యకత తెలిసేలా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా హనుమకొండ అర్బన్ ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె.మధురిమ, సూపరింటెండెంట్ లక్ష్మి కాంత్ రెడ్డి, ఎక్స్ టెన్షన్ అధికారి వి.సింధు రాణి, పోషణ అభియాన్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ టి.సుమలత, సూపర్ వైజర్ కవిత, పోషణ అభియాన్ డీపీఏ స్వాతి, బ్లాక్ కో ఆర్డినేటర్ ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

## 19,26 తేదీల్లో సదరం

**వరంగల్ వాయిస్, ములుగు :** ములుగు జిల్లాలో ఈ నెల 19న శారీరక వికలాంగులు, వినికిడి లోపం, మూగ వారికి, 26న శారీరక వికలాంగులు, కంటి చూపు లోపం కలిగిన వారికి జిల్లా ఆసుపత్రి ములుగులో ప్రత్యేక సదరం క్యాంపులు నిర్వహిస్తున్నామని జిల్లా ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.జగదీశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులు సమీపంలోని మీ సేవ కేంద్రానికి వెళ్లి రూ.35 చెల్లించి దివ్యాంగుల స్లాట్ బుకింగ్ చేసుకోవాలన్నారు. మీ సేవ వారు ఇచ్చిన రసీదు, సంబంధిత వైద్య పరీక్షల రిపోర్టులు తీసుకొని ఎంపిక చేసుకున్న తేదీన ఉదయం 10 గంటలకు జిల్లా ఆసుపత్రి ములుగుకు రావాలని ఆయన కోరారు.

## ఉపాధి హామీని సద్వినియోగం చేసుకోవాలి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** గ్రామీణ ప్రాంత కూలీలు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు ఎంపీడీవో సిలార్ సాహెబ్ అన్నారు. తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో మంగళవారం పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత నిరుపేద కూలీలు ప్రతిరోజు రూ.272 పడేవిధంగా పనులు చేయాలని, ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీలు వారి వెంట సరైన పనిముట్లు తెచ్చుకొని నిర్దేశించిన కొలతల ప్రకారం పారదర్శకతతో పనులు చేయాలని ఆయన తెలిపారు. పని ప్రదేశంలో వస్తున్నటువంటి కూలీల వివరాలను పరిశీలించారు. అనంతరం అమ్మాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించారు. లక్ష్యానికి అనుగుణంగా మొక్కల పెరుగుదల చేపట్టాలని, వేసవిలో ఉదయం, సాయంత్రం రెండు పూటల మొక్కలకు నీళ్లు పోయాలని సూచించారు.

## మాజీ మంత్రి తక్కెళ్లపల్లిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** మాజీ మంత్రి తక్కెళ్లపల్లి పురుషోత్తరావును సీనియర్ కాంగ్రెస్ నాయకులు గజ్జల లింగమూర్తి, దాసి రామ్ దేవ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి తక్కెళ్లపల్లి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచండని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన కార్యకర్తలు, నాయకులను గౌరవించండని ప్రత్యేకంగా సూచించారు. కాంగ్రెసులో సీనియర్ నాయకులకు సరైన గుర్తింపు ఇచ్చి వాళ్ళ స్థాయికి తగ్గట్టు పోస్టులు కూడా ఇవ్వాలని, సీనియర్ నాయకులను కాపాడుకోవాలని మంత్రులకు విన్నవించినట్లు వారు తెలిపారు.

## 27వ డివిజన్‌లో హెల్త్ ఆఫీసర్ సందర్శన



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని 27వ డివిజన్‌లో అబ్బనికుంట యాకుపురాలో సానిటేషన్ పనులను వరంగల్ నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ స్థానిక సమస్యలు హెల్త్ ఆఫీసర్ దృష్టికి తీసుకువెళ్లారు. స్థానిక పెద్దలు రిటైర్ సబ్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ గౌస్‌ఖాన్, రాజన్న, దస్తగిరి, కాంగ్రెస్ నాయకులు గుల్లపల్లి రామకృష్ణ, సర్దార్ జస్వీర్ సింగ్, కోటేశ్వర్, కుమారస్వామి, స్వరూప, రజియా, నయీమా, సానిటరీ ఇన్ స్పెక్టర్ సంపత్ రెడ్డి, మధుకర్, సానిటరీ జవాన్లు సుజాత, బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రేవూరిని విమర్శించే స్థాయి చల్లాకు లేదు

### మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి



**వరంగల్ వాయిస్, పరకాల :** కాంగ్రెస్ పార్టీని, పరకాల ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే చల్లాకు లేదని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి అన్నారు. పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీను ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని, పార్టీ మారిన వారితో పార్టీకి నష్టం లేదని విమర్శిస్తున్న చల్లా ధర్మారెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సమైక్యవాది పార్టీలో పనిచేసిన, తెలంగాణ సాధించిన తర్వాత నీ స్వార్థ ప్రయోజనాల కోసం తెలంగాణ పార్టీలో చేరిన ధర్మారెడ్డి నీవు పార్టీ మారిన వారిని విమర్శించడం విడ్డూరమని మండిపడ్డారు. నీలాంటి స్వార్థపరులను పరకాల ప్రాంతంలో ఉండొద్దనే ఉద్దేశంతో ప్రజలందరూ నిన్ను ఓడించారని, ఈ ప్రాంతంతో సంబంధం లేని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకున్నారని గుర్తు చేశారు. ఏ పని చేసినా నీ స్వార్థం కోసమే ప్రారంభించి నీ అనుచరులకు కట్టబెట్టిన ఘనత నీదని విమర్శించారు. పరకాలను అభివృద్ధికి నోచుకోకుండా చేసిన వ్యక్తి ఎవరంటే పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకోసారి కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే నీ సంగతి చూస్తామని చల్లా ధర్మారెడ్డి ఖబర్దార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరకాల మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, కౌన్సిలర్లు పంచగిరి జయమ్మ, ఒంటేరు సారయ్య, ఏకు రాజు, కాంగ్రెస్ నాయకులు రాజేశ్వరరావు, ఒంటేరు రామ్మూర్తి, పసుల రమేష్, నల్లెలు అనిల్, మార్క రఘుపతి, కోడపాక కర్ణాకర్, ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, పావుశెట్టి వెంకన్న, పల్లెబోయిన శ్రీనివాస్, గూడెం కృష్ణమూర్తి, నారగోని కుమారస్వామి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సదస్సుకు తరలిన బస్సులు



**వరంగల్ వాయిస్, పరకాల :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన మహిళా సదస్సులో పాల్గొనేందుకు పరకాల మండలం నుంచి రెండు బస్సులలో వంద మంది మహిళలు తరలివెళ్లారు. ఈ బస్సులను మండల పరిషత్ అధ్యక్షురాలు తక్కళ్లపల్లి స్వర్ణలత, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు, ఏపీఎం క్రాంతిలతో కలిసి జండా ఊపి ప్రారంభించారు. ప్రతి బస్సులో ఒక ఏపీఎం, పోలీసు, ఏఎన్ఎంలను ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరికీ ఉదయం బ్రేక్ ఫాస్ట్, టీ, వాటర్ బాటిల్స్, స్నాక్స్ అండ్ మధ్యాహ్నం ఘట్ కేసర్ లో భోజనం, రాత్రి డిన్నర్ కూడా ఏర్పాటు చేసినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షుడు తక్కళ్లపల్లి స్వర్ణలత మాట్లాడుతూ ముఖ్య మంత్రి గత పది సంవత్సరాలుగా వెనకబడిన మహిళా సంఘాలను బలోపేతం చేసేందుకు మహిళా సదస్సు ఏర్పాటు చేయడం సంతోషదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఓఏలు, మహిళ సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## బీజేపీ సభకు వెళుతున్న నాయకులు

### బస్సును జెండా ఊపి ప్రారంభించిన వెంకట్ రావు



**వరంగల్ వాయిస్, మడికొండ :** హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో మంగళవారం పోలింగ్ బూత్ అధ్యక్షులు, ఆ పై స్థాయి నాయకులతో విజయ సంకల్ప సమ్మేళన సభ నిర్వహిస్తున్నారు. ఈ సభకు ముఖ్య అతిథిగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా విచ్చేస్తున్నారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గం మడికొండ, కడిపికొండ నుంచి బస్సులో బయలుదేరిన బీజేపీ నాయకులకు మడికొండ చౌరస్తాలో బీజేపీ జిల్లా నాయకులు పొనగోటి వెంకట్ రావు, నాయిని కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం మహేందర్, 45వ డివిజన్ అధ్యక్షుడు చెన్నబోయిన శివ, బీజేవైఎం జిల్లా నాయకులు తక్కలపల్లి నిఖిల్ రావు, మడికొండ పోలింగ్ బూత్ అధ్యక్షుడు బైరపాక వెంకటేష్, ధరావత్ సునీల్, మాచర్ల రంజిత్, గడ్డం కిరణ్, పల్లకొండ రాజేందర్, చట్ల అజయ్, పండుగ రాజకుమార్, దుప్పెల్లి అరవింద్, దార ధనుంజయ్, కడిపికొండ పోలింగ్ బూత్ అధ్యక్షులు నాయిని ప్రభాకర్, నాగరాజు, సుంచు రాజ్ కుమార్, విజ్య నాగరాజు, శ్రీమన్నారాయణ, హరికృష్ణ, ప్రేమ్ కుమార్, శ్రీకాంత్, ఇరబోయిన రణదేవ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల నియామకంలో అవరోహణ క్రమం పాటించాలి

### డీఎస్సీ పోస్టులను పెంచాలి

### బీఎస్ఎఫ్ కేయూ ఇంచార్జి కళ్లేపల్లి ప్రశాంత్



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీ ప్రాంగణంలో మంగళవారం నిరుద్యోగ విద్యార్థుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ కేయూ ఇంచార్జి కళ్లేపల్లి ప్రశాంత్ మాట్లాడుతూ గురుకుల నియామకంలో అవరోహణ క్రమం పాటించాలని తెలంగాణలోని గురుకులాలలో డీఎల్, జేఎల్, పీజీటీ, టీజీటీ పోస్టులను ప్రభుత్వం అవరోహణ క్రమం పాటించకుండా ఇష్టం వచ్చినట్టు నిర్వహించడం జరిగినదని, దీనివల్ల నాలుగు వేల బ్యాక్ లాగ్ పోస్టులు ఏర్పడడం వల్ల పీజీటీ, జేఎల్ టీజీటీ పోస్టులకు 1:2 సెలెక్ట్ అయిన విద్యార్థులు నష్టపోవడం జరుగుతున్నదని తెలిపారు. ప్రభుత్వం వెంటనే అవరోహణ క్రమం పాటించడం వల్ల ఒక బ్యాక్ లాగ్ పోస్టు కూడా మిగలకుండా నిరుద్యోగులకు న్యాయం జరిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ పోస్టులను వెంటనే అవరోహణ క్రమంలో నింపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం లోపు 2 లక్షల జాబ్స్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరకు సొంతంగా నోటిఫికేషన్ విడుదల చేయలేదని, ఎన్నికల సమయంలో 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ వేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం గత ప్రభుత్వం ఇచ్చిన 6000 పోస్టులకు మరో ఐదు వేలు కలిపి 11000తో దగా డీఎస్సీ వేసిందన్నారు. వెంటనే 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగ విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. గ్రూప్ 2, గ్రూప్ 3 పోస్టులను పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 46 వలన కానిస్టేబుల్ నిరుద్యోగులకు నష్టం జరుగుతుందని, ఈ జీవోని వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎఫ్ కేయూ అధ్యక్షుడు శివకుమార్, పరిశోధక విధ్యార్థులు గాజుల వెంకన్న, రాజేందర్, శివ, నవీన్, రమేష్, విష్ణు, రాజేష్, రమేష్, సందీప్ పాల్గొన్నారు.

# కూరపాటి లింగమూర్తి సంతాప సభను జయప్రదం చేయండి

## పోస్టర్ ఆవిష్కరించిన ఐఎఫ్‌టీయూ నాయకులు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** పీడిత ప్రజల పక్షపాతి విప్లవ కార్మికోద్యమ నేత ఐఎఫ్ టీయూ జాతీయ నాయకుడు కామ్రేడ్ కూరపాటి లింగమూర్తి అలియాస్ రామారావు గత నెల 19న అమరత్వం చెందాడు. ఆయన స్మరిస్తూ ఐఎఫ్ టీయూ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 17న సంతాప సభ వరంగల్ లోని కాశిబుగ్గ జంక్షన్ వద్ద ఉన్న లక్ష్మీపురం కమ్యూనిటీ హాల్ లో జరుపుతున్నామని ఐఎఫ్ టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఆరెల్లి కృష్ణ తెలిపారు. ముందుగా ఖిలా వరంగల్ మధ్య కోటలో లింగమూర్తి సంతాప సభ పోస్టర్ ను నాయకులు, కార్మికులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆరెల్లి కృష్ణ మాట్లాడుతూ కూరపాటి లింగమూర్తి నగరంలో విప్లవ, కార్మిక ఉద్యమ నిర్మాణానికి కృషి చేశారని తెలుపుతూ ముఖ్యంగా ఆజం జాహి మిల్లు కార్మికుల కోసం ప్రింటింగ్ అండ్ బైండింగ్ కార్మికుల వేతనాల కొసం యూనియన్ స్థాపించి అనేక విజయాలు సాధించి పెట్టారని గుర్తు చేశారు. నాటి ప్రభుత్వం లింగన్నను అరెస్ట్ చేసి చిత్రహింసలు పెట్టి అక్రమ కేసులు బనాయించి జైలులోకి పంపిందన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం నిర్బంధాన్ని ఎదుర్కొంటూ విప్లవ కార్మిక ఉద్యమాన్ని నిర్మించాడని ఆయన అన్నారు. తెలుగు రెండు రాష్ట్రాల్లో ఐఎఫ్ టీయూ జాతీయ నాయకుడిగా పని చేశారని, కార్మిక వర్గంతో పాటు వివిధ వర్గాల ప్రజలు పాల్గొని సంతాప సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు, ఏఐకేఎంఎస్ నాయకులు రాచర్ల బాలరాజు, ఐఎఫ్ టీయూ నగర ప్రధాన కార్యదర్శి జన్నారం రాజేందర్, నాయకులు ప్రభాకర్, ఏలియా రాజు, నారాయణ, గంద్రతి హరిబాబులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సాగు నీరు అందించే బాధ్యత మాది

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**వరంగల్ వాయిస్, పాలకుర్తి :** మండల కేంద్రంలోని మిషన్ భగీరథ గెస్ట్ హౌస్ లో రైతులకు ధర్మ సాగర్ రిజర్వాయర్ నుంచి నీళ్లు విడుదలపై స్థానిక శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ ధర్మసాగర్ రిజర్వాయర్ నుంచి నీళ్లు విడుదలయ్యాయి, కండ్లు తెరిచి చూస్తే కనపడుతాయన్నారు. అసత్య ప్రచారాలు మానుకోవాలని, ప్రజలు తిరస్కరించిన మీ తీరు మారట్లేదని బీఆర్ఎష్ నేతలపై మండిపడ్డారు. రేపు ఉదయం వరకు నీళ్లు అందిస్తామని, రైతులెవరూ ఆందోళన చెందొద్దని కోరారు. సాగు నీరు అందించే బాధ్యత మాది, ప్రతిపక్షాల మాటలు నమ్మకండన్నారు. రేపు ఉదయం వరకు కచ్చితంగా నీరు అందుతుందని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి తెలిపారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి నీళ్లు వచ్చే విషయం తెలుసుకొని కావాలని ఫోన్ లో పోజులు కొడుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారం ఉన్నప్పుడు రైతుల మీద గతంలో లేని ప్రేమ ఇప్పుడే గుర్తొచ్చిందా అని ఎద్దేవా చేశారు. ప్రజల కోసం పని చేసే కాంగ్రెస్ ప్రభుత్వంపై ధర్నాలు, రాస్తోరోకోలు చేసి బీఆర్ఎస్ పార్టీ వాళ్లు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అనంతరం అధికారులతో రివ్యూ నిర్వహించి సాగు నీటిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. రైతులు ఇబ్బందులకు గురికాకూడదని, అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## అమిత్ షా సభకు తరలిన బీజేపీ శ్రేణులు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా హైదరాబాద్ ఎల్ బీ స్టేడియంలో జరగబోయే బూత్ అధ్యక్షుల "విజయ సంకల్ప సమ్మేళనంలో" పాల్గొనే సమావేశానికి పరకాల నియోజకవర్గం నుంచి బీజేపీ బూత్ స్థాయి అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు బయలుదేరిన బస్సుకు బీజేపీ పరకాల నియోజకవర్గ నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు ఈ చందర్ రెడ్డి ఉన్నారు.

## ముస్లింలపై పట్టింపు లేని రేవంత్ సర్కార్

### జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు నయీముద్దీన్



**వరంగల్ వాయిస్, బాలసముద్రం :** రేవంత్ సర్కార్ కు ముస్లింలపై పట్టింపు లేదనిబీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు నయీముద్దీన్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం ప్రారంభమైన మసీద్, ఈద్గాల వద్ద కనీస ఏర్పాట్లు కరువయ్యాయని తెలిపారు. రంజాన్ పండుగకు ప్రత్యేక నిధులు కేటాయింపు ఎందుకు లేదని ప్రశ్నించారు. అదే బీఆర్ఎస్ ప్రభుత్వం రంజాన్, బక్రీద్ సందర్భంగా అన్ని వసతులు ఏర్పాటు చేసేదని వివరించారు. అంతే కాకుండా బట్టల పంపిణీ, ముస్లిం పండుగలకు అత్యధిక నిధుల కేటాయింపు చేసిందని, రేవంత్ సర్కార్ ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. రాజకీయంగా క్యాబినెట్ లో ముస్లింలకు చోటు ఏదని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే మసీద్, ఈద్గాల వద్ద క్లీనింగ్, లైటింగ్, నీటి వసతి, తదితర మౌలిక వసతులు వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ నాయకులు అఫ్జల్, సలీల్, హజీద్, నాయకులు పులి రజినీకాంత్, పులి సారంగపాణి, రవీందర్ రావ్, శ్రీధర్, ఉపేందర్, కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టేందుకు కృషి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని 40వ డివిజన్ ఉప్పరోనికుంట వద్ద గల ఖాళీ స్థలాల యజమానులు సహకరిస్తే అధికారుల సహకారంతో పూర్తిస్థాయిలో డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టుటకు తగు చొరవ చూపుతానని మరుపల్ల రవి అన్నారు. రంగశాయిపేట నుంచి మురుగు నీరు మంకీ ఫుడ్ కోర్ట్ మీదుగా ఉర్సు మురుగునీటి శుద్ధి కేంద్రం వెళ్లుటకు ఒక కోటి 20 లక్షలు రూపాయల నిధులతో 10 ఫీట్ల వెడల్పుతో సగం వరకు డ్రైనేజీ నిర్మాణం జరిగింది. కొందరు ఖాళీ స్థల యజమానులు అభ్యంతరం తెలపడం వలన శ్మశాన వాటికలోకి మురుగునీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. డ్రైనేజీ చివర చెత్తాచెదారాన్ని ప్లాస్టిక్ వస్తువులను జేసీబీ ద్వారా తొలగింపజేశారు. ఉర్సు ప్రతాప్ నగర్ లో పారిశుద్ధ కార్మికులు చేపట్టిన మురుగు కాలువల క్లీనింగ్ పనులను పరిశీలించారు. జవాన్ ప్రశాంత్, స్థానికులు ఉన్నారు.

## అథర్వ హాస్పిటల్‌ను సందర్శించిన సూర్య



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండలోని అథర్వ హాస్పిటల్ ను మహబూబాబాద్ పార్లమెంటరీ యువజన కాంగ్రెస్ ఇంచార్జి, మంత్రి సీతక్క తనయుడు ధనసరి సూర్య మంగళవారం సందర్శించారు. అథర్వ హాస్పటల్ విచ్చేసి ఆదివాసి విద్యార్థి నేత, కాకతీయ యూనివర్సిటీ స్కాలర్ వాసం ఆనంద్ -ప్రేమ జ్యోతి దంపతులకు పుత్రుడు జన్మించిన సందర్భంగా బాబుని చూసి, దంపతులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సూర్యకు ఆ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

## బీజేపీ సభకు తరలిన నాయకులు

### బస్సులను జెండా ఊపి ప్రారంభించిన రావు పద్మ



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హైదరాబాద్ ఎల్ బీ గ్రౌండ్స్ లో మంగళవారం జరుగుతున్న బీజేపీ బూత్ సంకల్ప్ సమ్మేళనం సభకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుంచి బయలుదేరి వెళ్లిన బస్సులను హనుమకొండ హంటర్ రోడ్ లోని బీజేపీ జిల్లా కార్యాలయం వద్ద బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మా రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొలను సంతోష్ రెడ్డి, గాదె రాంబాబు, ఆకుల శ్రీకాంత్, అరణ్య రెడ్డి, కడవెరు శ్రీనివాస్, గంధసిరి శ్రీకాంత్, రఘు, హరీష్, రొకుల సతీష్, కురిమిండ్ల సది, సంపత్ రెడ్డి, ఆకాష్ సింగ్, నిఖిల్ చోప్రా, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ విజయ సంకల్ప సభకు తరలిన కార్యకర్తలు



**వరంగల్ వాయిస్, పరకాల :** హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరగబోయే బీజేపీ బూత్ అధ్యక్షుల "విజయ సంకల్ప సమ్మేళనంలో పరకాల పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి ఆధ్వర్యంలో " పాల్గొనే సమావేశానికి పరకాల నియోజకవర్గం నుంచి బస్సులో బీజేపీ నాయకులు బయలుదేరి వెళ్లారు. బీజేపీ బూత్ స్థాయి అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తరలివెళుతున్న బస్సును జెండా ఊపి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, హుజురాబాద్ నియోజకవర్గం ప్రభారి డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, పరకాల నియోజకవర్గ నాయకులు డాక్టర్ పగడాల కకాళీ ప్రసాద్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జ సత్యనారాయణరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరకాల నియోజకవర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్, గొట్టి ముక్కుల రాంబాబు, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు భరత్, పరకాల పట్టణ ఉపాధ్యక్షుడు సంఘ పురుషోత్తం, కిసాన్ మోర్చ అధ్యక్షులు ఆకుల రాంబాబు, ఆకుల రాజేందర్, బూత్ అధ్యక్షులు దాసరి వెంకటేశ్వర్, రామకృష్ణ, గాజుల రంజిత్, లక్క సతీష్, సతీష్, మహిళా నాయకురాలు వేలిశెట్టి శారద పాల్గొన్నారు.

## సీఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నగరంలోని ఇంతజార్ గంజ్ ఎస్ హెచ్ఓ గా బాధ్యతలు తీసుకున్న సీఐ ఎం.శివ కుమార్ ను కాశిబుగ్గ 19 డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐకి పూల బోకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోసిలివేరు రాజు, రాకేష్ రెడ్డి, అజర్, రాజేష్ సంపత్, రామ్మోహన్. పాల్గొన్నారు.

# ఆదర్శ మున్సిపాలిటీగా తొర్రూరును తీర్చిదిద్దుతాం

## రూ.39 కోట్లతో మున్సిపల్ బడ్జెట్ ఆమోదం

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** తొర్రూర్ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం 2024-25 కు సంబంధించిన బడ్జెట్ సమావేశంలో చైర్మన్ రామచంద్రయ్య అధ్యక్షతన ముఖ్యఅతిథిగా పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యేను కమిషనర్ పాలకవర్గం పూల బొకేతో స్వాగతించారు. ఈ కార్యక్రమములో వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి పాల్గొన్న సమావేశంలో 2024- 25 సంవత్సరానికి సంబంధించి మున్సిపాలిటీకి వచ్చే ఆదాయ వ్యయాలకు సంబంధించిన నివేదికను సమావేశంలో కమిషనర్ శాంతికుమార్ ప్రవేశపెట్టారు. ఈ నివేదికపై ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వార్డుల వారీగా వచ్చే ఏడాది పాటు అభివృద్ధి పనులపై కూడా పాలకమండలితో చర్చించారు. రూ.39 కోట్ల 19 లక్షల బడ్జెట్ ను ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు. మున్సిపాలిటీ నిధులను ప్రజలకు అవసరమయ్యే రీతిలో ఖర్చు అయ్యేవిధంగా ప్రతి ఒక్క కౌన్సిలర్ కృషి చేయాలన్నారు. ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని ప్రజలకు తాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. సిబ్బంది కూడా తక్కువగా ఉండటం వల్ల శానిటేషన్ సిబ్బందిని పెంచుటకు గవర్నమెంట్ కు సిఫార్సు చేస్తానన్నారు. రానున్న రోజుల్లో తొర్రూరును ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, మున్సిపల్ ఏఈ రంజిత్, కౌన్సిలర్లు భూసాని రాము, తునం రోజా, తూర్పాటి సంగీత రవి, పేర్ల యమునా, జంపా దారావత్, సునీతజైసింగ్, నరుకుటి గజానంద్, దొంగరి రేవతి శంకర్, కర్నె నాగజ్యోతి నాగరాజు, గూగులోత్ శంకర్, కొలుపుల శంకర్, కోఆప్షన్ సభ్యులు గుండాల యాకాంత నరసయ్య, మహమ్మద్ జలీల్, జలకం శ్రీనివాస్, అకౌంటెంట్ శ్రీనివాసరావు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొడవటంచ నృసింహుడి ఆలయ హుండీ లెక్కింపు

## ఆదాయం రూ.11,58,011



**వరంగల్ వాయిస్, రేగొండ :** కోడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించారు. ఉమ్మడి రేగొండ మండలంలోని కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలోని హుండీలు భక్తులు సమర్పించిన కానుకలు లెక్కించగా నోట్లు రూ. 10,99,235 లు, నాణెములు రూ.58,776, మొత్తం రూ.11,58,011లు లభించాయి. 2024, సంవత్సరం జాతర సందర్భంగా జరిగిన బహిరంగ వేలంలో కొబ్బరికాయలు పూజ సామాగ్రి అమ్ముకొను హక్కునకు రూ.4,24,000లు, పూల దండాలు, విడి పూలు అమ్ముకొను హక్కునకు రూ.11000 లు ఆదాయం సమకూరిందని ఆలయ కార్యనిర్వహణాధికారి బిల్లా శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం పర్యవేక్షణ అధికారి డి .అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఆలయంలోని హుండీలను లెక్కించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముల్కనూరి భిక్షపతి, ముఖ్య అర్చకులు టి.బుచ్చమాచార్యులు, మాజీ ఆలయ చైర్మన్ మాదాటి అనిత కరుణాకర్ రెడ్డి, అర్చక కమిటీ సభ్యులు ఎం శ్రీధర్, ఎం ఓంకార్, డి. కోటేశ్వర్ రావు, సున్నాయిల సుధాకర్, కొమురాజు రవి, కే. జోగెందర్, నాగుల సుదర్శన్, ఎల్ తిరుపతి, గోరంట్ల శ్రావణ్, రవి, సదిరం లక్ష్మి, ఎస్ సంజీవ్ రెడ్డి, పేరాల తిరుపతి, ఇల్లి కళావతి, పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో దూసుకుపోతున్న మహిళలు

## ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ (టీఎస్-ఎన్పీడీసీఎల్) విద్యుత్ భవన్, కార్పొరేట్ కార్యాలయంలో మంగళవారం అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని జరుపుకున్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యుత్ శాఖలో మహిళల పాత్ర అద్వితియమని, ఆపరేషన్ విభాగంలో పనిచేస్తున్న మహిళల సేవలు వెలకట్టలేమని అన్నారు. మహిళలకు సహాయ సహకారాలు ఎల్లవేలలా అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. అన్ని రంగాలలో మహిళలు దూసుకుపోతున్నారని వారి సేవలు శ్లాఘనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డైరెక్టర్లు బి. అశోక్ కుమార్, టి.సదర్ లాల్ , వి.మోహన్ రావు , వి.తిరుపతి రెడ్డి, జియం అన్నపూర్ణ, మహిళ ఉద్యోగులు నాగరాణి, చైతన్య, స్వాతి, సునీత, గంగా జమున, కల్పన, లక్ష్మి, మధుమతి, కవిత, మాధురి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# ప్రాచీన వారసత్వ సంపదను కాపాడుకోవడం అందరి బాధ్యత

## జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా





**వరంగల్ వాయిస్, రేగొండ :** ప్రాచీన వారసత్వ సంపదను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. ఆజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా జియో లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రేగొండ, మండలం పాండావులగుట్ట వద్ద నిర్వహించిన జియో హెరిటేజ్ అవగాహన సదస్సులో పాల్గొని, హెరిటేజ్ వాక్ ను జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ ప్రాచీన వారసత్వ సంపదను కాపాడుకోవడం అందరి బాధ్యత అని, మన వారసత్వ సంపదను, ఇతర వనరులను కాపాడడానికి జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా పనిచేస్తుందని చెప్పారు. స్వాతంత్ర్యానికి ముందుగానే 174 సంవత్సరాల క్రితం జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సంస్థ ఏర్పడిందన్నారు.పురాతన వారసత్వ ప్రదేశాలు గుర్తిస్తున్న క్రమంలో దేశంలో 90 ప్రాంతాలను జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా గుర్తించిందని, అందులో మన జిల్లాలోని పాండవుల గుట్టను గుర్తించడం సంతోషకరమని అన్నారు. హిమాలయాల కంటే ముందుగానే మన పాండవుల గుట్ట ఏర్పడినట్లు చరిత్ర ఆధారాలు ఉన్నాయని తెలిపారు. చారిత్రక వారసత్వ సంపదను కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని ప్రాచీన పాండవుల గుట్టను చూడడానికి చాలామంది ఇతర ప్రాంతాల నుంచి వస్తారని, దాని ద్వారా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. పాండవుల గుట్ట లాంటి ప్రాంతాలలో జియో హెరిటేజ్ లాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఈ ప్రాంతానికి గుర్తింపు లభించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తాయని తెలిపారు. విద్యార్థులు ప్రాచీన వారసత్వ సంపద గురించి అవగాహన పెంపొందించుకుని, వాటిని కాపాడుకోవడం కోసం పాటుపడాలని జిల్లా కలెక్టర్ కోరారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ జాతీయ భూ విజ్ఞాన వారసత్వ సంపదను సంరక్షించడానికి అనేక చట్టాలను రూపొందించు కుంటున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం అధ్వర్యంలో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ద్వారా భావితరాలకు మన ప్రాచీన వారసత్వ సంపద గూర్చి తెలిపేందుకు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా దేశ వ్యాప్తంగా 90 అతి ప్రాచీన ప్రాంతాలను ప్రాంతాలను గుర్తించిందని అందులో తెలంగాణ రాష్ట్రంలోని పాండవుల గుట్ట ఒకటని అన్నారు. విద్యార్థులు పాండవుల గుట్ట గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, రాబోవు రోజుల్లో సైంటిస్టులుగా ఎదిగి మన జిల్లాకు, రాష్ట్రానికి, తద్వారా దేశానికి సేవలు అందించాలని ఆయన సూచించారు. ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే పాండవుల గుట్ట గొప్ప ప్రాముఖ్యత కలిగిన ప్రాంతమని రూ.168.5 కోట్ల సంవత్సరాల క్రితం ఇసుక రేణువుల ద్వారా గుట్ట ఏర్పడిందని తెలిపారు. పాండవుల గుట్ట దేశంలోనే ఏకైక అధ్భుతమైన ప్రాంతం అని 150 మీటర్ల ఎత్తుతో 3 నుండి 7 కిలోమీటర్ల పొడవు ఉత్తర, దక్షిణ ధృవాల వైపు ఏర్పడిందన్నారు. చరిత్ర ఆధారాల ప్రకారం పాండవుల గుట్టలో రాష్ట్రకూటులు, పాండవులు వచ్చి నివాసం ఉన్నట్లు చరిత్ర చెబుతుందని అన్నారు. ఇక్కడ ఉన్న రాక్ పెయింటింగ్ అద్భుతంగా అందరినీ ఆకట్టుకుంటుందన్నారు. క్రీస్తు పూర్వం 10వేల సంవత్సరాల నుండి 5 వేల సంవత్సరాల వరకు ఉన్న ఆదిమానవుల కాలం నాటి ప్రాచీన చిత్రాలు రేపటి భావి తరాలకు చూపెట్టడం కోసం జియో హెరిటేజ్ అవగాహన సదస్సు కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇసుక రేణువుల ద్వారా ఏర్పడిన ప్రాంతం ఇది జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి ఈ ప్రాంతాన్ని ఇంకా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి వసంత, ఎంపీపీ పున్నం లక్ష్మి, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



**వరంగల్, వాయిస్, డోర్నకల్ :** సిరోల్ మండలం చిలుక్కోయాలపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఊడుగుల వెంకన్న ఆధ్వర్యంలో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. .కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీరోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండపల్లి కరుణాకర్ రెడ్డి హాజరై గ్రామంలోని రూ.10 లక్షల వ్యయంతో 264 మీటర్ల సీసీ రోడ్ల శంకుస్థాపన పనులు ప్రారంభించారు. మండల ఉపాధ్యక్షుడు బుడిగెం లక్ష్మీనారాయణ, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు రాము, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ రమేష్, గ్రామ మాజీ సర్పంచ్ నాగాటి ఉపేంద్ర ఉప్పలయ్య, ఉప సర్పంచ్ బానోత్ బుజ్జి వెంకన్న, గ్రామ వార్డ్ మెంబర్ సభ్యులు, గ్రామ ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోత్ వీరన్న, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి అడ్వకేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మీటింగ్




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హంటర్ రోడ్ బీసీ హాస్టల్ లో జరిగిన పద్మశాలి అడ్వకేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశానికి గంజి గణేష్ అధ్యక్షత వహించగా తెలంగాణ స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ దుస్స జనార్ధన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పరపతి సంఘ సమావేశంలో కోశాధికారి రాజుకుమర్ సంవత్సర అకౌంట్స్ వివరాలు వివరించగా, దుస్స జనార్ధన్ వారి సొంతంగా అమెండెడ్ న్యూ క్రిమినల్ మేజర్ ఆక్ట్ బుక్స్ ఉచితంగా పద్మశాలి న్యాయవాదులకు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో దాసరి ప్రేమ సాగర్, దుస్స శివశంకర్, శమంతుల శ్రీనివాస్, కొండబత్తుల రమేష్ బాబు, వలుస సుధీర్, మార్గం వీరాస్వామి, బీమానాధుల శ్రీనివాస్, కటకం యాదగిరి, బొమ్మ నాగరాజుతో పాటు సీనియర్, జూనియర్, మహిళ న్యాయవాదులు పాల్గొన్నారు.

# పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్ల అందజేత

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఆరేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఎల్లంశెట్టి వంశీ బహుకరించిన సుమారు రూ.15 వేల విలువ కలిగిన సీలింగ్ ఫ్యాన్లను మూడో డివిజన్ కార్పొరేటర్ జన్ను శిభారాణి అనిల్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తూముగంటి వెంకన్నఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శిభారాణి మాట్లాడుతూ ఎల్లంశెట్టి వంశీ సేవా గుణాన్ని, వారి ఔదార్యాన్ని కొనియాడారు. పీఏసీఎస్ డైరెక్టర్ బుద్దె పెద్దన్న పాఠశాలలోని భౌతిక వసతులు అయిన బోరు మోటర్ రిపేర్, పాఠశాల కిటికీలకు ఇనుప గ్రిల్ చేయించుటకు ముందుకు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చేలమల్ల నాగేశ్వర్ రావు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అల్లం బాలకిషోర్ రెడ్డి వ్యక్తి కాదు శక్తి

## జిల్లా కాంగ్రెస్ నాయకుడు సాయిలి ప్రభాకర్



**వరంగల్ వాయిస్, గీసుకొండ :** మండలంలో వివిధ గ్రామాలలో ప్రజలు కష్టాలలో, బాధలో ఉన్న ప్రజానీకానికి అన్నా అంటే నేనున్నా అని అల్లం బాలకిషోర్ రెడ్డి ఆ కుటుంబాలను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి వారికి ఆర్థిక సహాయాన్ని చేసి కుటుంబాలకు పెద్దన్నలా నిలుస్తున్నారని జిల్లా కాంగ్రెస్ నాయకుడు సాయిలి ప్రభాకర్ అన్నారు. గ్రామాలలో విద్య వైద్యం పై శ్రద్ధ చూపుతూ మెడికల్ క్యాంపులు నిర్వహించుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండే విధంగా చూస్తున్నారని కొనయాడారు. పేద విద్యార్థులకు హాస్టళ్లలో దుప్పట్లు, బుక్స్ అందిస్తున్నాడు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ పార్టీ బలోపేతానికి ఎమ్మెల్యే సహకారంతో నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అందుకే కిషోర్ రెడ్డి వ్యక్తి కాదు ఈ మండలానికి ఒక శక్తి అని జిల్లా కాంగ్రెస్ నాయకుడు సాయిలి ప్రభాకర్ అన్నారు.

# విద్యార్థి సంఘ నాయకుడిపై అక్రమ కేసు సరికాదు

## సమగ్ర విచారణ జరపాలి

## ఏసీపీ దేవేందర్ రెడ్డికి విద్యార్థి సంఘాల వినతి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగర పరిధిలోని భీమారంలో గల బీసీ బాలికల స్టూడెంట్ మేనేజ్ మెంట్ హాస్టల్ లో జరుగుతున్న అవినీతి అక్రమాలను వెలికితీయడానికి విద్యార్థి సంఘం నాయకులు ఆర్టీఐ ద్వారా సంబంధిత బీసీ సంక్షేమ శాఖను కోరటం జరిగింది. అనంతరం హాస్టల్ అవినీతిపై హనుమకొండ జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. దీనిపై సంబంధిత బీసీ సంక్షేమ శాఖ విచారణ జరుపుతున్న తరుణంలోనే హాస్టల్ వార్డెన్ రేణుకుంట్ల ప్రియాంక తన అవినీతి, అక్రమాలు బయటపడతాయనే ఉద్దేశంతో తన అవినీతి అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి భాషబోయిన సంతోష్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టడం సమంజసం కాదని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. మంగళవారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో హనుమకొండ ఏసీపీ కే.దేవేందర్ రెడ్డికి భాషబోయిన సంతోష్ పైన హాస్టల్ వార్డెన్ రేణుకుంట్ల ప్రియాంక పెట్టిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై సమగ్ర విచారణ జరపాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఏసీపీ ఆఫీసు నుంచి బయటకు వచ్చిన అనంతరం విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ సాధారణ ఎస్సీ, ఎస్టీ అణగారిన వర్గాల రక్షణ కోసం ఉపయోగించుకోవలసిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ను కొంతమంది ప్రభుత్వ అధికారులు తాము చేస్తున్న అవినీతి, అక్రమాలను కప్పిపుచ్చుకోని, తప్పించుకోవడానికి ఉపయోగించుకోవడం శోచనీయమని అన్నారు. ప్రభుత్వ హాస్టల్ అధికారులు విద్యార్థి సంఘాల నాయకులను బెదిరించాలని చూస్తే వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు భయపడరని, పోరాటాలతోనే తగిన గుణపాఠం చెబుతామని గుర్తు చేశారు. ఈ కేసు విషయంలో సంబంధిత పోలీసు ఉన్నతాధికారులు ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండ నిష్పక్షపాతంగా విచారణ జరిపి దోషిగా తేలితే సంతోష్ ను చట్టపరంగా శిక్షించాలని, లేకపోతే హాస్టల్ లో జరిగే అవినీతి, అక్రమాలపై విజిలెన్స్ అధికారుల విచారణకు హాస్టల్ వార్డెన్ సిద్ధం కావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు పీడీఎస్ యూ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల చరణ్, పీడీఎస్ యూ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నరసింహారావు, యుఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ రాజేష్ నాయక్, నాయకులు వినయ్, రాజేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్ప నాగేంద్రుడికి ప్రత్యేక అలంకరణ



హనుమకొండలోని సిద్దేశ్వర ఆలయంలో మంగళవారం మిధున సర్ప నాగేంద్రుడికి, సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక అలంకరణ

\- వరంగల్ వాయిస్, హనుమకొండ

## జీరో బిల్లు రాని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** 200 యూనిట్లు లోపు కరెంటు వాడుకొన్న ఇంటి యజమానుల దగ్గర నుంచి కరెంట్ బిల్లు వసూలు చేయమని ప్రభుత్వం తెలియజేసినందున ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి జీరో బిల్లు రానిచో మళ్లీ దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని వరంగల్ మహానగరపాలక సంస్థ డీసీ కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం ఉర్సు సీఆర్సీ సెంటర్ లో 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవితో కలిసి ఆన్ లైన్ చేస్తున్న విధానాన్ని పర్యవేక్షించి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. అర్హులైన లబ్ధిదారులు ఈనెల ఆఖరి వరకు దరఖాస్తు చేసుకోవచ్చని వారికి తెలిపారు. 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ ప్రభుత్వం తలపెట్టిన ఆరు గ్యారెంటీ పథకంలో భాగంగా అర్హులైన కరెంటు, గ్యాస్ సిలిండర్ లబ్ధిదారులు తమకు లబ్ధి చేకూరనిచో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని ప్రజలను కోరారు. మహానగర పాలక సంస్థ ఆర్ఐ లింగమూర్తి ఉన్నారు.

## బయోమెట్రిక్ పద్ధతిని ఉపసంహరించుకోవాలి




**వరంగల్ వాయిస్, వరంగల్ :** సీఐటీయూ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పక్షాన బయోమెట్రిక్, సీసీ కెమెరాల విధానాన్ని ఉపసంహరించుకోవాలని ఏకశిలా పార్కు నుంచి వరంగల్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ ద్వారా వెళ్లి అనంతరం అంగన్వాడీ టీచర్లు అండ్ హెల్పర్లు కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, అంగన్వాడీ టీచర్లు అండ్ హెల్పర్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రుక్మిణి రాజేశ్వరి పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశ పెట్టొద్దని, మమ్మల్ని అవినీతిపరులుగా చిత్రీకరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బంది పెట్టాలనే ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ విధానాన్ని ఖండిస్తున్నామన్నారు. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తక్షణమే వెనుక తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు నిర్మల, రేణుక, వి.లక్ష్మి, అనిత, సత్యవతి, ఓదెమ్మ, పద్మ, మంజుల రాధా చంద్రమ్మ, రాజా పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువులో ముందుండాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి చదువుతూ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా పరీక్ష సామాగ్రిని వరంగల్ హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఉచితంగా అందించింది. ఇందులో ఎగ్జామ్ ప్యాడ్, జామెంట్రీ బాక్స్, పెన్నులు, పెన్సిల్స్, స్కేల్స్, ఎరిజర్ మొదలగు సామగ్రితో పాటు ఒక రిస్ట్ వాచ్ ను అందించారు. ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి పరీక్షలలో అత్యుత్తమ గ్రేడ్ కనబరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు బిందు శ్రావణి, కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రాము అధ్యక్షత వహించగా పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, దేవేందర్ రెడ్డి, వెంకటాచలం, నీరజ, జ్యోతి, కొమురయ్య, రాజు పాల్గొన్నారు.

# నాణ్యమైన పౌష్టికాహారం అందించడం సంతోషకరం

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**వరంగల్ వాయిస్, ములుగు :** నాణ్యమైన పౌష్టికాహారం అందించడం సంతోషకరమని, రక్తహీనత లేని మండలంగా తీర్చి దిద్దాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పోషణ పక్షంలో భాగంగా కన్నాయిగూడెం మండలం చింతగుడెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ తల్లుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో దొరికే సరైనా మంచి పోషకాహారం తీసుకోవాలని సూచించారు. తల్లి గర్భం నుంచి మొదలుకొని బిడ్డకు రెండు సంత్సరాలు వచ్చేవరకు మంచి పోషాకాహరం తీసుకోని ఆరోగ్యంగా ఉండాలన్నారు. అంగన్వాడీ కేంద్రంలో కిచెన్ గార్డెన్ పెంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ పి.శ్రేజ ప్రి స్కూల్ పిల్లలకు సంబంధించిన పుస్తకాలను, మెటీరియల్ ను పరిశీలించారు. అక్కడ ఎర్పాటు చేసిన చిరు ధాన్యాల పదర్శనను కలెక్టర్ తిలకించారు. అనంతరం ఆరోగ్యవంతమైన పిల్లలకు ప్రశంసాపత్రాలను కలెక్టర్ అందజేశారు. అనంతరం ఎంఆర్ సీ బిల్డింగ్ లో మండల స్థాయి సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ పి. శ్రీజ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్ డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, పంచాయతీ సెక్రటరీ, ఈజీఏస్, మెడికల్ అండ్ హెల్త్ సిబ్బందితో మండలంలోని సమస్యల గురించి ఆరా తీశారు. రాబోయే కాలంలో తాగునీటి సరఫరా కొరత లేకుండా యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండలంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లెనినా, ఆర్ డబ్ల్యూఎస్ఎస్ ఈ మల్లేశం, సీడీపీఓ హేమలత, మండల ప్రత్యేకాధికారి ఏపీడీ వెంకట నారాయణ, తహశీల్దార్ సలీం, ఎంపీడీఓ అనిత, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ ఇమ్మానుయేల్ ఏడబ్ల్యూటీ సుజాత, సాధన, రాణి పాల్గొన్నారు.

# ప్రధానికి కోటి ఉత్తరాల ఉద్యమం

## ప్రతి రైలులో ఐదు సాధారణ బోగీలు ఉండాలి

## సామాజికవేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్




**వరంగల్ వాయిస్, చిన్న గూడూరు :** వ్యక్తిగత అవసరాలు, ఉద్యోగ బాధ్యతల నిర్వహణ నిమిత్తం ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశం వెళ్లే వారు నిత్యం రైలు ప్రయాణం చేసే వారు ఒకటి లేదా రెండు జనరల్ బోగీలో ప్రయాణం చేయడం ఎంతో ఇబ్బందితో కూడుకొన్నదని రైలులో అయిదు సాధారణ బోగీల సాధన సమితి జాతీయ అధ్యక్షుడు, సామాజికవేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం చిన్న గూడూరులో అయిదు సాధారణ బోగీల సాధన సమితి ఆధ్వర్యంలో ప్రధానమంత్రికి దేశవ్యాప్త కోటి ఉత్తరాల ఉద్యమ కార్యక్రమం చిన్న గూడూరు సీనియర్ సామాజికవేత్త రామ్మడుగు బ్రహ్మం అధ్యక్షతన చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ ప్రతి రైలులో అయిదు జనరల్ బోగీలు ఉండాలని కోరుతూ ప్రధానమంత్రికి దేశవ్యాప్త కోటి ఉత్తరాల ఉద్యమంలో భాగంగా జిల్లాలో తొలుత చిన్న గూడూరు నుంచి ప్రారంభించగా ఉద్యమానికి మద్దతుగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ జిల్లా అధ్యక్షుడు కొండబత్తుల ఈశ్వర్ ప్రసాద్, గంగాధర చంద్రయ్య , కొమ్ము నరేష్, బెడద నారాయణ, డిష్ శ్రీను, కొమ్మ అశోక్, కిషన్ నాయక్, శ్రీనివాసు, వేణు, రామయ్య సుమారుగా 200 మంది ఉత్తరాలు రాసి పోస్ట్ ఆఫీస్ డబ్బాలో వేశారు.



# సలార్ -2 షూటింగ్ త్వరలోనే..

ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన యాక్షన్ థ్రిల్లర్ 'సలార్ పార్ట్-1: సీజ్ ఫైర్'. గతేడాదిలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకొని కలెక్షన్ల వర్షం కురిపించింది. దీంతో దీని రెండోభాగం కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. తాజాగా నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ దీనిపై అప్‌డేట్ ఇచ్చారు. 'నేను ప్రభాస్ మంచి స్నేహితులం. ఎప్పుడూ ఒకరితో ఒకరం మాట్లాడుకుంటూ టచ్‌లో ఉంటాం. సలార్ రెండో భాగం షూటింగ్ అతి త్వరలోనే ప్రారభం కానుంది' అని చెప్పారు. ఇటీవల నటుడు బాబీసింహా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సలార్ పార్ట్2 కథ సిద్ధంగా ఉందని.. ఏప్రిల్‌లో చిత్రీకరణను ప్రారంభించాలని భావిస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాది దీని విడుదలకు ఎ÷-లాన్ చేసినట్లు తెలిపారు. దీంతో వచ్చే నెలలో సలార్ సెట్స్ పైకి వెళ్లడం ఖాయమంటున్నారు అభిమానులు. పార్ట్ 2ను 'శౌర్యాంగ పర్వం' పేరుతో రూపొందించనున్నారు. ఎన్నో ప్రశ్నలతో మొదటి భాగాన్ని ముగించిన ప్రశాంత్ నీల్.. రెండో పార్ట్‌లో వాటికి ఎలాంటి సమాధానాలు చెబుతారో అని ప్రేక్షకులు ఈ సీక్వెల్ కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ప్రభాస్ ప్రస్తుతం 'కల్కి 2898 ఏడీ'లో నటిస్తున్నారు. దీని చిత్రీకరణ తుది భాగానికి చేరుకుంది. భారీ అంచనాల మధ్య ఈ చిత్రం వేసవి కానుకగా మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దీనితో పాటు మారుతి దర్శకత్వంలో 'రాజా సాబ్' లోనూ ప్రభాస్ నటిస్తోన్నారు. రొమాంటిక్ హారర్ కామెడీ నేపథ్యంలో ఇది తెరకెక్కుతోంది.

# ఓపెన్ హైమర్‌కు అవార్డుల పంట




## 7 కేటగిరీల్లో ఆస్కార్ అవార్డులు

ప్రస్తుతం ఎక్కడ చూసినా 'ఓపెన్‌హైమర్' చిత్రం పేరే వినిపిస్తోంది. విడుదలైన దగ్గర నుంచి వార్తల్లో నిలిచిన ఈ సినిమా.. సినీ రంగంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే ఆస్కార్ అవార్డుల్లో సత్తా చాటింది. ఏకంగా 7 కేటగిరీల్లో ఆస్కార్‌ను సొంతం చేసుకుంది. హాలీవుడ్ దర్శకుడు క్రిస్టఫర్ నోలన్ దర్శకత్వంలో వచ్చిన 'ఓపెన్‌హైమర్' గురించి కొన్ని ఆసక్తికర విషయాలు చూద్దాం.. దర్శకుడు క్రిస్టఫర్ నోలన్ 'ఓపెన్‌హైమర్' కోసం మూడేళ్లు కష్టపడ్డారు. 2020లో వచ్చిన 'టెనెట్' తర్వాత ఆయన పూర్తి శ్రద్ధ ఈ చిత్రంపైనే పెట్టారు. ప్రతి సన్నివేశాన్ని అద్భుతంగా మలిచి విజువల్ వండర్‌ను సృష్టించారు. ఇప్పుడు ఆ కష్టానికి ప్రతిఫలం దక్కింది. ఉత్తమ దర్శకుడిగా ఆస్కార్ వరించింది. సాధారణంగా నోలన్ సినిమాల్లో మనసును కదిలించే దృశ్యాలు ఎక్కువగా ఉంటాయి. అయితే, 'ఓపెన్‌హైమర్'లో మొదటిసారి శృంగార సన్నివేశాన్ని చేర్చారు. ఈ సీన్‌పై ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ..'ఇంతకు ముందు ఎప్పుడూ చేయని పనులు చేయాలంటే సవాలుగా ఉంటుంది. ఈ సీన్ పెట్టాలంటే భయపడ్డాను. తగు జాగ్రత్తలు తీసుకున్నాను' అన్నారు. క్రిస్టఫర్ నోలన్ తెరకెక్కించిన మొదటి బయోపిక్ 'ఓపెన్‌హైమర్' కావడం విశేషం. దీన్ని 'ది ట్రయంఫ్ అండ్ ట్రాజెడీ ఆఫ్ జె రాబర్ట్ ఓపెన్‌హైమర్' అనే పుస్తకం ఆధారంగా రూపొందించారు. ఈ ఆస్కార్ విన్నింగ్ దర్శకుడు 'ఓపెన్‌హైమర్' నిడివి విషయంలో ఏమాత్రం వెనకడుగు వేయలేదు. గతంలో ఆయన తెరకెక్కించిన చిత్రం ఇంటర్ స్టెల్లార్ 2 గంటల 49 నిమిషాల నిడివి ఉండగా.. ఈ చిత్రం మూడు గంటల రన్‌టైమ్‌తో ఆయన చిత్రాల్లో తొలి స్థానంలో నిలిచింది. అంత పెద్ద చిత్రమైనప్పటికీ దీనికి విపరీతమైన ప్రేక్షకాదరణ లభించింది. ఈ సినిమాలో సీజీఐ అంటే కంప్యూటర్ జనరేటెడ్ ఇమేజరీ ను ఉపయోగించకపోవడం గమనార్హం. ఇందులోని న్యూక్లియర్ పేలుడు దృశ్యాలతో కూడిన క్లైమాక్స్‌లో సీజీఐ సాయం లేకుండా రీక్రియేట్ చేశారు. దీనిపై మాట్లాడుతూ.. క్వాంటమ్ డైనమిక్స్, ఫిజిక్స్‌ను వీలైనంత వాస్తవికంగా చిత్రీకరించాలనుకొని ఇలా చేసినట్లు వెల్లడించారు. గతేడాది జులై 21న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రంపై విమర్శలూ వచ్చాయి. ఈ సినిమాలోని ఓ శృంగార సన్నివేశంలో మతగ్రంథాలను చూపించడంపై కొంతమంది ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కరెక్ట్ కాదంటూ పోస్టులు పెట్టారు. ఆ సీన్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు.

## ఓటిటిలో ఆస్కార్ సినిమాలు

సినీ ప్రియులకు పండగ రోజు. వారి అభిమాన చిత్రాలు ఆస్కార్ అవార్డులను సొంతం చేసుకున్నరోజు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ సారి కూడా లాస్ ఏంజిల్స్‌లోని డాల్బీ థియేటర్ ఈ వేడుకకు వేదికగా మారింది. దీంతో ఆస్కార్ అవార్డులు గెలిచిన చిత్రాలు.. ఇప్పుడు ఏ ఓటీటీల్లో స్ట్రీమింగ్ అవుతున్నాయో తెలుసుకునే పనిలో పడ్డారు సినీ ప్రియులు.

ఓపెన్‌హైమర్:
జియో సినిమా (మార్చి 21 నుంచి అందుబాటులోకి రానుంది)
పూర్ థింగ్స్: డిస్నీహాట్ స్టార్
ది హోల్డోవర్స్: అమెజాన్ ప్రైమ్
అమెరికన్ ఫిక్షన్:
అమెజాన్ ప్రైమ్ వీడియో
అనాటమీ ఆఫ్ ఎ ఫాల్:
అమెజాన్ ప్రైమ్ వీడియో
ది జోన్ ఆఫ్ ఇంట్రెస్ట్:
అమెజాన్ ప్రైమ్ వీడియో
బార్బీ జియో సినిమా
గాడ్జిల్లా మైనస్ వన్:
ప్రస్తుతం అందుబాటులో లేదు







# పుష్ప-2 సినిమా కోసం ..

## భారీగా తరలివచ్చి స్వాగతించిన అభిమానులు

అల్లు అర్జున్ 'పుష్ప 2' సినిమా షూటింగ్ కోసం విశాఖపట్నం వెళ్లారు. ఇప్పుడు ఈ రెండో పార్టు ఆగస్టు 15న విడుదలవుతోంది. అందుకోసం షూటింగ్ కూడా త్వరితగతిని పూర్తి చెయ్యడానికి చూస్తున్నారు. ఈ సినిమాకి దర్శకుడు సుకుమార్, నిర్మాతలు మైత్రి మూవీ మేకర్స్. ఇప్పుడు ఈ సినిమా షూటింగ్ కోసమని విశాఖపట్నం వెళ్లిన అల్లు అర్జున్ కి విశాఖ విమానాశ్రయంలో అయన అభిమానులు ఘన స్వాగతం పలికారు. అతను హైదరాబాదు నుండి విశాఖపట్నం బయలుదేరగానే విశాఖ విమానాశ్రయానికి పెద్ద ఎత్తున అల్లు అర్జున్ అభిమానులు చేరుకున్నారు. విమానాశ్రయం నుండి బయటకి వచ్చిన అర్జున్ అభిమానులకి అభివాదం చేస్తూనే ఇక తాను బస చేసిన హోటల్ వరకు వెళ్లారు. అల్లు అర్జున్ కూడా ఇంతమంది అభిమానులు వస్తారని ముందుగా ఊహించి వుండరు. మామూలుగా సినిమా నటులు హైదరాబాదు నుండి బయట ప్రదేశాలకి వెళ్ళినప్పుడు విమానాశ్రయం దగ్గర కొంతమంది అభిమానులు ఉంటూ వుంటారు. కానీ అర్జున్ విషయంలో అలా కాకుండా కొన్ని వేలమంది అభిమానులు విమానాశ్రయానికి రావటంతో పాటు, తన అభిమాన నటుడు వాహనం ముందు కొన్ని వందల మోటారు సైకిళ్లతో ప్రయాణం చేస్తూ పూల వర్షం కురిపించారు. అల్లు అర్జున్‌కి ఇప్పుడు ఎంత క్రేజ్ వుంది అనేది తెలుస్తోంది. సుకుమార్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటోన్న ఈ చిత్రాన్ని సుకుమార్ రైటింగ్స్ అసోసియేట్‌తో మైత్రీమూవీ మేకర్స్ నిర్మిస్తుంది. ఈ చిత్రం తాజా షెడ్యూల్ ఈ రోజు నుంచి వైజాగ్‌లో ప్రారంభమైంది. అభిమానులు ఆప్యాయతను చూసి ఐకాన్‌స్టార్ ఫిదా అయిపోయారు.

# తెలంగాణ ఔన్నత్యాన్ని చాటుదాం..

**దేవాలయాల అభివృద్ధికి కృషి**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**వరంగల్ అభివృద్ధిపై సచివాలయంలో సమీక్ష**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని చాటేలా రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి, రెవెన్యూ , హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. వరంగల్ కాళోజీ కళాక్షేత్రం పనుల పురోగతి, భద్రకాళి దేవస్థానం అభివృద్ధి పనులపై మంగళవారం సచివాలయంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయత్ రాజ్ శాఖ మంత్రి సీతక్క, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో అధికారులతో సమీక్షించారు. చారిత్రాత్మక భద్రకాళి దేవస్థానం అభివృద్ధి పనులను ఆగమశాస్త్ర ప్రకారం నిర్మాణాలను చేపట్టాలని ఈ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రూ.30 కోట్లతో దేవస్థానాన్ని అభివృద్ధి చేస్తున్నామని ఇందులో రూ.20 కోట్లను ఎస్ డీఎఫ్ క్రింద, రూ.10 కోట్లను కాకతీయ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (కుడా) సమకూరుస్తుందని తెలిపారు. తొమ్మిది అంతస్తుల రాజగోపురం నిర్మిస్తున్నామని, మాడవీధుల నిర్మాణంతో పాటు ఆలయం చుట్టూ రాతి బేస్మెంట్ నిర్మించనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ తెలంగాణ భావజాలాన్ని వ్యాపింపచేసేందుకు కృషి చేసిన కాళోజీ నారాయణరావు కళాక్షేత్ర పనులను రెండు నెలల్లో పూర్తి చేయాలని, అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలను కూడా తనిఖీ చేయాలని, జరిగిన పనులకంటే ఎక్కువ మొత్తంలో కాంట్రాక్టర్లకు నిధులు విడుదలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మునిసిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిశోర్, దేవాదాయ శాఖ కమిషనర్ వి.అనిల్ కుమార్, హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయిక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రవాహానికి ఎదురీదిన ధీర వనిత సీతక్క

**ప్రశంసించిన సీఎం రేవంత్ రెడ్డి**

**వరంగల్ వాయిస్, ములుగు :** హైదరాబాద్ ముఖ్యమంత్రి కార్యాలయంలో ప్రముఖ రచయిత, టీజీవో నాయకుడు అస్నాల శ్రీనివాస్ రచించిన సీతక్క జీవిత చరిత్ర 'రణధీర'పుస్తకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఆధునిక చరిత్ర నిర్మాణం కోసం జరిగిన విప్లవ, ప్రజాస్వామిక పోరాటాలలో భాగస్వామిగా ఉండే అరుదైన అవకాశం సీతక్కకు దక్కిందని కొనియాడారు. ప్రజలకు మేలు చేసే రాజకీయాలలోకి రావాలనుకునే వారికి సీతక్క జీవన ప్రస్థానం మార్గదర్శిగా నిలుస్తుందన్నారు. రచయిత అస్నాల శ్రీనివాస్ సంక్లిష్ట సంక్షోభాల నుంచి సీతక్క ఎదిగిన వైనాన్ని సామాజిక, రాజకీయ దృక్కోణంతో విలువైన సమాచారాన్ని అందించాడన్నారు. ప్రజా పోరాటాలలో తెలంగాణ వీర వనితలు భారత్ కు దీప శిఖలుగా నిలిచారని ఆ అపురూప వారసత్వాన్ని సీతక్క కొనసాగిస్తున్నారన్నారు. ఇది ఒక కరదీపిక లాగ నిలుస్తుందన్నారు. భావవంతంగా, ప్రతిభావంతంగా సీతక్క ప్రస్థానాన్ని నమోదు చేసి భవిష్యత్ తరాలకు ఒక నిధిగా ఉండే రీతిలో రాసిన రచయిత అస్నాల శ్రీనివాస్ ను ముఖ్యమంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయత్ రాజ్, మహిళాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, రచయిత అస్నాల శ్రీనివాస్, సీతక్కతో కలిసి ఉద్యమంలో పాల్గొన్న మిత్రులు సూరపనేని నాగేశ్వర్ రావు, తీగల జీవన్ గౌడ్, సుధాకర్, టీపీసీసీ అధికార ప్రతినిధులు డాక్టర్ రియాజ్, అవేలి దామోదర్ రావు, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాస్, శ్యామ్, రామారావు, సామంతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

# ఎన్నికల సిబ్బంది వివరాలివ్వండి

**రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్**




**వరంగల్ వాయిస్, హనుమకొండ:** ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచించారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ లోని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి కార్యాలయం నుంచి సంయుక్త ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని జిల్లాల కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లతో రానున్న పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ ఏఆర్వో వద్ద ఆ అసెంబ్లీ నియోజకవర్గ మొత్తం ఓటర్ల జాబితా ఉండాలని, అదేవిధంగా ఇతర అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల సమాచారం ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ వివరాలు ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈవీఎంల ర్యాండమైజేషన్, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల సమాచారం, ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది, పోలీస్ సిబ్బంది సమాచారం వెంటనే పంపాలన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా అడిషనల్ కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, నారాయణ, డీపీవో లక్ష్మీరమాకాంత్, డీసీవో సత్యనారాయణ రెడ్డి, డీఈవో డాక్టర్ అబ్దుల్ హై, హనుమకొండ, పరకాల తహసీల్దార్లు విజయ్ కుమార్, భాస్కర్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రసాదరావు, నాయబ్ తహసీల్దార్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# అనాధ విద్యార్థులకు ఉచిత విద్య అభినందనీయం

**కార్పొరేటర్ ఇమ్మడి లోహిత**

**ఘనంగా గౌతమి హై స్కూల్ 28వ వార్షికోత్సవం**




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ ఎన్జీవోస్ కాలనీ రోడ్డులోని గౌతమి హై స్కూల్ 28వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం రాత్రి గోకుల్ నగర్ లోని అంబేద్కర్ భవన్ లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా 58వ డివిజన్ కార్పొరేటర్ ఇమ్మడి లోహిత, ప్రత్యేక ఆహ్వానితులుగా హడుప్సా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు వర్తమాన జనార్ధన్, సలహాదారుడు తక్కలపల్లి బుచ్చిబాబు, వరంగల్ జిల్లా విశ్రాంత విద్యాశాఖ అధికారి బూర విద్యాసాగర్ గౌడ్ హాజరై జ్యోతిని వెలిగించి సరస్వతి మాత చిత్రపటానికి నివాళులర్పించారు. ఇమ్మడి లోహిత మాట్లాడుతూ 1997 సంవత్సరంలో ఎన్జీవోస్ కాలనీలో 100మంది విద్యార్థులతో గౌతమి హైస్కూల్ ను తంగళ్ళపల్లి రాజేశ్వరరావు స్థాపించి నేడు 600మంది విద్యార్థులకు తక్కువ ఫీజుతో అనుభవం గల ఉపాధ్యాయలచే కార్పొరేట్ తరహాలో నాణ్యమైన విద్యను అందిస్తున్నారని చెప్పారు. కొన్ని ఏళ్ల నుంచి ప్రతి యేట 40 మంది అనాథ విద్యార్థులను చేరదీసి ఉచిత విద్యను అందించడం అభినందనీయమని ఆమె కొనియాడారు. విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేది కేవలం ఉపాధ్యాయులు మాత్రమేనని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సమావేశంలో కరస్పాండెంట్ తంగళ్ళపల్లి శ్రీలత, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాజకీయ మీడియాకు ప్రభుత్వ ప్రకటనలు నిషేధించాలి

**టీఎస్ జేయూ డిమాండ్**

**రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మెరుగు చంద్రమోహన్, తోకల అనిల్ కుమార్**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జేయూ) రాష్ట్ర కార్యవర్గ సమావేశం మంగళవారం హైదరాబాద్ ఆర్టీసీ చౌరస్తాలోని రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఇండియా (ఎన్ యూజేఐ) ఉపాధ్యక్షులు నారగౌని పురుషోత్తం అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్ట్ మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శిగా తోకల అనిల్ కుమార్, రాష్ట్ర కార్యదర్శిగా కొమ్మల వాసు కుమార్, కోశాధికారిగా పాపని నాగరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ కు అనుబంధంగా ఇందిరాగాంధీ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఏర్పాటు చేయాలని తీర్మానించారు. అదే విధంగా ఇప్పటి వరకు ఉన్న 18 జిల్లా కార్యవర్గాలకు తోడు మిగిలిన 15 జిల్లాలలో మహాసభలు నిర్వహించి కమిటీలను ఎన్నుకోవాలని తీర్మానించారు. అదే విధంగా జిల్లా మహాసభల అనంతరం రాష్ట్ర మహాసభ నిర్వహించి పూర్తిస్థాయి కార్యవర్గ రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని తీర్మానించారు. వివిధ రాజకీయ పార్టీలకు అనుబంధంగా ఉన్న మీడియా సంస్థలకు ప్రభుత్వపరంగా ప్రకటనలు ఇవ్వవద్దని తీర్మానించారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు రాష్ట్ర కార్యవర్గం చర్యలు తీసుకోవాలని సమావేశం నిర్ణయించింది. నూతనంగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధ్యక్షతన చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర కార్యవర్గం అభినందించింది. గత దశాబ్ద కాలంగా గత ప్రభుత్వ ఎలాంటి సహకారానికి నోచుకోని తెలంగాణలోని స్థానిక పత్రికలకు ఏం ప్యానల్ మెంట్ కల్పించడంతోపాటు అడ్వర్ టైజ్ మెంట్లు విడుదల చేయాలని తీర్మానించారు.

# బీసీ సాధన పోరాటానికి కలిసి రావాలి

**ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్**




**వరంగల్ వాయిస్, వరంగల్ :** చట్ట సభల్లో బీసీ వాటా సాధన కోసం తెలంగాణలో కొనసాగుతున్న బీసీ మహా పాదయాత్రకు ప్రతీ గ్రామంలో బ్రహ్మరథం పడుతున్నారని, బీసీల నుంచి ఎదిగి వారి ఓట్లతో గెలిచిన నాయకులు మాత్రం చట్టసభల్లో వాటా కోసం గత 11 రోజులుగా నిర్విరామంగా కొనసాగుతున్న పాదయాత్ర ఉద్యమానికి మద్దతుగా కలిసి రాకపోవడం బాధాకరమని, చట్టసభల్లో వాటా కోసం జరిగే పోరాటంలో ఆయా పార్టీల నాయకులు కలిసిరావాలని, అలా కలిసిరాని నాయకులను రానున్న కాలంలో బీసీ వ్యతిరేకులుగా భావించాల్సి వస్తుందని ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్ అన్నారు. గత 11 రోజులుగా కొనసాగుతున్న బీసీ మహా పాదయాత్ర 222 కిలోమీటర్లు పూర్తి చేసుకొని మంగళవారం నార్కట్ పల్లి మండలం అమ్మనబోలు గ్రామానికి చేరుకున్న సందర్భంగా మండల నాయకుల సమక్షంలో మహాత్మా జ్యోతరావు పూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హిందూ బీసీ మహా సభ రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సిద్దేశ్వర్లు, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్, ఏఐఓబీసీ జాక్ వైస్ చైర్మన్లు వెలుగు వనిత, పటేల్ వనజ, రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గౌడ్, నాయకులు సింగారపు అరుణ, ఎర్ర శ్రీహరి గౌడ్, కె.విజయ్ కుమార్, ఎర్రమల్ల శ్రీను, సింగారపు అరుణ, గడిపె విమల, బాలస్వామి, ఎర్రమల్ల శ్రీను, ఎర్ర శ్రీహరి గౌడ్, గిరగాని బిక్షపతి గౌడ్, అజయ్ పటేల్, చాపర్తి కుమార్ గాద్దే, అనంతుల రాంప్రసాద్, కొంగర నరహరి, విశ్వపతి, కుంట విజయ్ కుమార్ తదితరులు పాల్గొనగా, నార్కట్ పల్లి మండలం వివిధ సంఘాల నాయకులు బాసాని నర్సయ్య, బాసాని ఉప్పలయ్య, లక్ష్మయ్య, పైండ్ల రాంచందర్, ఎం.డి షరీఫోద్దీన్ పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com